# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 20, అక్టోబర్ 2023 | పేజీలు: 04




# ఆడబిడ్డనై వస్తున్నా..
# ఆశీర్వదించండి

- అపోహలు వద్దు టికెట్ నాదే.. గెలుపు నాదే..
- తుది శ్వాస వరకు ప్రజా సేవలో తరిస్తా
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)- అక్టోబర్ 19:

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఆడబిడ్డగా మీ ముందు వస్తున్న ఆశీర్వదించాలని, పాలకుర్తితో సంబంధంలేని ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపిం చాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మాటేడు, చెర్లపాలెం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ ఇంటింటికి జాన్సమ్మ కార్యక్రమం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానికులు, కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి పలువురిని పలకరించి తమకు, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. నేను అమెరికాలో ఉన్నప్పటికీ ఇక్కడే పుట్టాను.. ఇక్కడ పెరిగాను.. నా గతమంతా ఇక్కడే.. భవిష్యత్తు అంతా ఇక్కడే... తన శేష జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.మీ ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండి.. ఆదరించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉంటానని స్పష్టం చేశారు.నేను దాచుకోవడానికి దోచుకోవడానికి రాలేదని ప్రజాసేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. రాజకీయంలోకి రాకముందే 35 ఏళ్ల క్రితం నుండే అమెరికాలో సంపాదించిన మిగతా 2లో..

## అచ్చంపేట ప్రజల చూపు
# హస్తం వైపు

### కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకుల వలస బాట

### గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం చేస్తున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 19:

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పు నుంతల మండలం రాయిచేడు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐదుగురు వార్డు మెంబర్లు, బిజెపి గ్రామ అధ్యక్షుడు, యువకులు మొత్తం 50 మంది గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మిగతా 2లో..



# ఆమ్రాబాద్‌లో బీఆర్ఎస్
# విస్తృత ప్రచారం

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అడుగడుగునా ప్రజలు నీరాజనం తెలుపుతూ ఘన స్వాగతం
- ప్రధాన ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- మీ అమూల్యమైన ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 19:

అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్లబావి, తుర్కపల్లి మాచారం గ్రామాలలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోకి రావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, మిగతా 2లో..





# ఆడబిడ్డనై వస్తున్న ఆశీర్వదించండి..



(మొదటిపేజీ తరువాయి..)

సంపాదనతో ఇక్కడ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేశారు. అపోహలు వీడాలని, అనుమానాలు వద్దని పాలకుర్తి టికెట్ నాదేనని మన అందరి లక్ష్యం కాంగ్రెస్ గెలుపుపేనని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దయాకర్ రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎర్రబెల్లికి వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వడం ఖాయమని తెలిపారు.

ఒకే వ్యక్తికి మూడు సార్లు అవకాశం ఇస్తే అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆస్తులు కూడగట్టుకుంటున్నాడని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నేటికీ పాలకుర్తి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయని, కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని హామీనిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని ఆ మాట నిలబెట్టుకుందన్నారు. ఇప్పుడు తెలంగాణకు ఇచ్చే గ్యారంటీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే అమలు అవుతాయన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిద్దామని పిలుపుని చ్చారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, సబ్బండ వర్గాల సంక్షేమ కోసం ఖమ్మం సభలో డిక్లరేషన్లు చేసిందని గుర్తుచేశా రు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో ఎంతో భరోసా ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయలని కోరారు.అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేసిన బయపడవొద్దని, మీకు అండగా నేను ఉన్నానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పార్టీలకు అతీతంగా, అర్హులైన వారందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండే కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని సైతం పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంగల్ రావు, కందాడి అచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు సంతోష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళ మండల అధ్యక్షురాలు స్రవంతి, అమ్మపురం ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు నల్ల మాస మహేష్, ఏ. నాగిరెడ్డి, నాయకులు జీనుగా రవీందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి,ఎద్దు మహేష్,పులుగుజ్జ రామచంద్రు,ధర్మారపు శీను, రమేష్ యాకయ్య రాజేందర్ నరసింహారెడ్డి,మహేందర్,చిట్టిమల్ల వెంకన్న, ఇస్తారి, బొల్లం రాములు, నవీన్,మధు రాంబాబు,లింగస్వామి పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రజల చూపు హస్తం వైపు





(మొదటిపేజీ తరువాయి..)

సమీక్షంలోగురువారం కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. స్థానిక నేత అచ్చంపేట అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ..... కాంగ్రెస్ 6 గ్యారంటీలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టడం జరిగిందన్నారు. వాటిని తూచా తప్పకుండా ఎన్నికల్లో గెలిచిన మరుక్షణము మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాస%శీ%, చేయూతను అందిస్తుందని, ధైర్యంగా ఉండండి కేంద్రంలో,రాష్ట్రంలో మన అచ్చంపేటలో హస్తం గెలుస్తుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్ మహాశయులను అడిగారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జెడ్పిటిసి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అమ్రాబాద్‌లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



(మొదటిపేజీ తరువాయి..)

పెద్దలు ఘన స్వాగతం పలుకుతూ స్వాగ తించారు. వెంకటేశ్వర స్వామి గ్రామం నుండి తుర్కపల్లి మాచారం గ్రామాల మీదుగా బిఆర్ ఎస్ పార్టీ ప్రచార రథం పై ప్రసంగం చేస్తూ ప్రజలతో చిందులేసి ప్రచారంలో తిరిగారు. అడుగడుగునా గ్రామ ప్రజలు నీరాజనం పలుకుతూ గువ్వల బాలరాజ్ కు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రధాన ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గ మాతల దగ్గర పూజలు చేశారు. మహిళలు ఎమ్మెల్యేకు నుదుటిపై బొట్టు పెట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ..... వరుస ఓటమిల పాలవుతున్న వంశీకృష్ణకు ఈ ప్రాంతంలో క్యాడర్ లేదని, ఆయన వెంట ఉన్న ప్రతి ఒక్కరు దొంగలేనని, జలను దోచుకోవడం తప్ప సేవ చేసే లక్ష్యం వారికి లేదని ఈ సందర్భంగా విమర్శించారు. ఎస్ఎల్బి పనులలో కోట్ల రూపాయలు దండుకున్న గజదొంగ వంశీకృష్ణ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి నిత్యం గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా అచ్చంపేట నియోజకవర్గం లోని చారకొండ మండలానికి పైలట్ ప్రాజెక్టు ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు అందించడం జరిగిన ఘనత మనకు దక్కిందన్నారు. మీ అమూల్యమైన ఓటు ద్వారా ముచ్చటగా మూడోసారి గెలిపించలని ఓటర్లను కోరారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితం అవుతానన్నారు. అభివృద్ధి అంటే ఏందో చేసి చూపిస్తానని మరోసారి భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు పేర్మల చెన్నకేశవులు, సర్పంచులు పెద్దిరాజు, శ్రీరాం నాయక్, సీనియర్ నాయకులు రాజారాం గౌడ్, తిరుమలయ్య, నిమ్మల శ్రీనివాసులు, పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# మన్ననూరులో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 19:

అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామానికి చెందిన 10మంది కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ శ్రీరామ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రవీం దర్ రెడ్డి, జిల్లా నాయకులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు సమక్షంలో మన్న నూర్ లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్ గౌడ్, మద్దిమడుగు దేవస్థాన కమిటీ డైరెక్టర్, మన్ననూరు మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షుడు పోల సతీష్, ప్రధాన కార్యదర్శి మంతటి బాల స్వామి, కప్పెర రవి, కార్యకర్తలు పురుషోత్తం, జనార్ధన్, గురుమూర్తి, వెంకటరమణ పాల్గొన్నారు.



## బాధ్యత గల పౌరులుగా ఓటు హక్కు
# వినియోగించుకుందాం






◆ కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 19:** సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి ఓటరు అవగాహన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి ఓటరు చైతన్య రథంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజక వర్గాల్లో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని, వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. ఓటు వేయడం నా భాధ్యత అనే నినా దంతో ప్రజలు అంద రూ ఓటింగ్‌లో భాగ స్వామ్యం కావాలని, తమ ఓటు ఓటర్ లిస్టులో ఉన్నదా లేదా అనే విషయాన్ని ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని చూసు కోవాలని పిలపునిచ్చారు. ఓటరు చైతన్య రథం ప్రధాన కూడళ్లు, మార్కెట్స్, బస్ స్టాండ్‌లు, జాతరలు, షాపింగ్ మా ల్స్, కాలనీల్లో తండాలలో ప్రచారం చేస్తుందని, ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, ఆర్డీఓ ఎల్.అలివేలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 19:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పాస్టర్స్ నూతన కమిటీ ఏకగ్రీవంగా గురువారం రోజు ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ చైర్మన్ గా పాస్టర్ మార్టిన్ లూథర్, వైస్ చైర్మన్ గా యేసుదాసు, కార్యదర్శిగా పాస్టర్ పరంజ్యోతి, సహాయ కార్యదర్శిగా జాన్ పాల్, కోశాధికారిగా పాస్టర్ రాజరత్నం, సలహాదారులుగా వెంకటయ్య, మోసే సభ్యులుగా శాలెం రాజు ఎన్నిక కావడం జరిగింది. నియోజకవర్గ మండల సభ్యులుగా డేవిడ్, కృపావరం, అబ్రహాము, జాన్, ఆనంద్, బయన్న,, జెకర్యా, ఆనంద్ కుమార్ లు అచ్చంపేట ఎంపీ షాలేం చర్చి నందు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గువ్వల బాలరాజు ఇంటింటి ప్రచారం







**అమ్రాబాద్(నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 19:** మండల పరిధిలోని వెంకటేశ్వర్ల బావి, తుర్కపల్లి గ్రామాలలో గురు వారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంశీకృష్ణకు క్యాడర్ లేదని, ఆయన వెంట ఉన్న వారు అందరూ దొంగలే అని, దోచు కోవడం తప్ప ప్రజలకు సేవ చేసే లక్ష్యం వారికి లేదని, ఎస్ఎల్బిసి ద్వారా కోట్ల రూపాయలు దండుకున్నారని విమర్శించారు. దళితబంధు పథకం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలోని చారకొండ మండలానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా అర్హులైన దళిత కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పదర జెడ్పీటీసీ రాంబాబు నాయక్, జిల్లా నాయకులు చెన్నకేశవులు, సర్పంచ్ పద్మ పర్వతాలు, గ్రామ అధ్యక్షులు దుగ్గి శ్రీను, బాలయ్య, ఉప సర్పంచ్ రవి, నాయకులు మహేందర్ రెడ్డి, సుందర య్య, ధర్మయ్య, సుదర్శన్, ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో
# గెలుపు ఖాయం

◆ నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సంబు వెంకటరమణ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 19:** రాష్ట్రంలో పాటు అచ్చంపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధిస్తారని నాగర్ కర్నూలు జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సంబు వెంకటరమణ అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ విజయదుందుభి మోగిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి గ్రామ గ్రామాన నీరాజనాలు పడుతున్నారన్నారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని నీళ్లు, నియమాకాలు, డబుల్ బెడ్ రూమ్ పేరుతో వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా చతికెళ్ల పడిందన్నారు. వచ్చేది పేదల కాంగ్రెస్ ప్రభుత్వమే అని గిరిజనులతో మాట్లాడారు. మహిళలు గురువారం మన్ననూర్ గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టింది. అమ్రాబాద్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ శంభు శోభ కాంగ్రెస్ పథకాలను మహిళలకు పూర్తిగా వివరిస్తూ, ముఖ్యంగా సిలిండర్ రూ.500 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లక్ష రూపాయలు ఇస్తున్నది. లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తున్నట్లు ఆల్రెడీ కర్ణాటకలో అమరపరుస్తున్నామని, బస్సు ప్రయాణం కూడా మహిళలకు ఫ్రీ అని కాంగ్రెస్ పథకాలను గ్యారంటీ కార్డులను చూపిస్తూ తమ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మహిళలు కాంగ్రెస్ పార్టీ వైపు బాగా ఆకర్షితులైతున్నట్లు, యువతకు, నిరుద్యోగ యువకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే జీవితాలు బాగుపడతాయి అనుకున్నారని ఆయన అన్నారు. ఇంతవరకు ఉద్యోగాలు రాక పాయే, పెట్టిన పరీక్షలు లీకేజీ ఆయ అని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని చూసి యువత కాంగ్రెస్ వైపు చూస్తుందన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే సుస్థిర పాలన

◆ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 19:** డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సుస్థిర పాలన సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు తెలిపారు. బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుల సమ్మేళనం గురువారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యమని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన అందుతుందని తెలిపారు. తెలంగాణకు తొమ్మిదేళ్ళలో రూ.9 లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి మోడీ తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. కేసిఆర్ సర్కారు అన్ని వర్గాలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నదని, ఉచితాల పేరుతో వరాలు కురిపిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు విచక్షణ కలిగిన వారని, కేసిఆర్ కుటుంబ పాలనకు సైతం చరమగీతం పడతారని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా ఇంఛార్జి యాప సీతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వర్, దొంగరి మహేందర్, రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, కన్నయ్య, పరుపాటి రాం మోహన్ రెడ్డి, సాయిని ఝాన్సీ, రచ్చ కుమార్, సోమన్న, నరేందర్, మండల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, పులిగిల్ల ఉపేందర్, కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి, బొమ్మనబోయిన సుధాకర్, నాయకులు తళారి సోమయ్య, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, నవీన్, విజయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

